క్లుప్తంగా

బేస్‌బాల్ నేషనల్స్‌కు విద్యార్థుల ఎంపిక



నాగాయలంక: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన బేస్ బాల్ పోటీల్లో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం వనమా రామకృష్ణ శుక్రవారం తెలిపారు. కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మిట్నూరులో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో బేస్‌బాల్ అండర్–14లో పాఠశాల విద్యార్థిని తుంగల ఉమాలక్ష్మి, అండర్–17లో బి.వినయ్, పారుపూడి ప్రిహాన్స్ ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. వీరు వచ్చే ఏడాది జనవరిలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పాఠశాల పీడీలు గాజుల లక్ష్మీప్రసాద్, కోసూరు పూర్ణచంద్రరావును ఎంపీపీ భోగాది రాఘవరాణి, జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, పీఎంసీ చైర్మన్ కన్నా లక్ష్మీకుమారి, మండల ప్రముఖులు, సహచర స్కూల్ స్టాఫ్ అభినందించారు.

మాధవస్వామి ఆలయంలో దీపోత్సవం



గూడూరు: గూడూరులోని మాధవ స్వామి ఆలయంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం దీపోత్సవం నిర్వహించారు. స్వామి వారికి క్షీరాబ్ది ద్వాదశ వ్రత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు. రాత్రి నిర్వహించిన దీపోత్సవం ఆకట్టుకుంది. వివిధ ఆకృతులలో వెలిగించిన దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పట్టాభి సీతారామయ్యకు ఘన నివాళి



మచిలీపట్నంటౌన్: 1923 సంవత్సరంలో స్థాపించిన ఆంధ్రా బ్యాంక్ 100 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం బ్యాంక్ వ్యవస్థాపకుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతి కార్యక్రమాన్ని నగరంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిలోని ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపక బ్రాంచ్ వద్ద బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో బ్యాంక్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీతారామయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆవరణలోని పట్టాభి సీతారామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 100 సంవత్సరాల కిందట ఆంధ్రా బ్యాంక్‌ను నెలకొల్పడం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులు ఉపాధి పొందారని చెప్పారు. ఇంతటి మహా మనిషి మచిలీపట్నం వాసి కావడం తమకు ఎంతో గర్వకారణమని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు.

బైక్ ఢీకొని ముగ్గురికి గాయాలు

కోనేరుసెంటర్: వేగంగా వచ్చిన బైక్ మోపెడ్‌ను ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మచిలీపట్నంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. సర్కారుతోటకు చెందిన తలారి శివ వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి తన నాలుగేళ్ల కుమారుడిని ట్యూషన్ నుంచి ఇంటికి తీసుకువచ్చేందుకు మోపెడ్‌పై శివ, శివ తండ్రి వెళ్లారు. బాలుడిని తీసుకుని మోపెడ్‌పై ఇంటికి బయలుదేరారు. జెడ్పీసెంటర్ వద్దకు రాగానే బైక్‌పై వేగంగా వచ్చిన ఓ యువకుడు శివ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివతో పాటు అతని తండ్రి, అతని నాలుగేళ్ల బాలుడు రోడ్డుపై పడిపోయారు. శివ కాలు విరిగిపోగా అతని తండ్రి తలకు బలమైన గాయాలయ్యాయి. శివ కుమారుడి చేతి వేలు తెగిపోవడంతో పాటు మొహంపై బలమైన గాయం అయ్యింది. స్థానికులు బాలుడిని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పిల్లాడి పరిస్థితి సీరియస్‌గా ఉందని చెప్పడంతో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తీసుకువెళ్లారు. బాలుడిని పరీక్షించిన ఆస్పత్రి సిబ్బంది మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి సిఫార్సు చేశారు. కాగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివ, అతని తండ్రి మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చిలకలపూడి సీఐ సతీష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళారీ వ్యవస్థ లేకుండా అర్హులకు పథకాలు



కంకటావలో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



పెడనలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి

- ఉత్సాహంగా 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'
- సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ
- ఇంటింటికీ వెళ్లి పథకాలపై అవగాహన

పెడన: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళారీ వ్యవస్థ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆరో సచివాలయం పరిధిలోని 16, 17 వార్డులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా ఆర్థిక సాయం అందుతుందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే గగనమయ్యేదన్నారు. ఆ పరిస్థితి లేకుండా ఉండాలంటే మళ్లీ మనకు జగనన్నే సీఎంగా ఉండాలని, అందుకే జగనన్నే ఆంధ్రకు కావాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మెట్ల గోపీ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మల్లి, సచివాలయాల కన్వీనర్ మతీన్‌ఖాన్, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా చేవేంద్ర గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. అధికారులతో కలిసి పార్టీ నాయకులు సంక్షేమ బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, సచివాలయాల సమన్వయకర్త బెజవాడ నాగబాబు, నాయకులు గరికపాటి రామానాయుడు, దావు బైరవలింగం, పామర్తి సాంబశివరావు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు మేలు..

అవనిగడ్డ: అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎంపీపీ తుంగల సుమతీదేవి అన్నారు. రెండో సచివాలయం పరిధిలోని లంకమ్మ మాన్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా ఆవిష్కరించారు. గృహ సారథులకు కార్యక్రమం గురించి సచివాలయాల మండల కన్వీనర్ షేక్ నజీర్‌బాషా దిశానిర్దేశం చేశారు. ఎంపీపీ సుమతీదేవి మాట్లాడుతూ సచివాలయ పరిధిలో సీఎం జగన్ పాలనలో జరిగిన సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ మరియాదేవి, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ తోట గణేష్ పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు మండలం కంకటావ సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్



లంకమ్మ మాన్యంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్, పార్టీ నాయకులు

కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేమలు సురేష్ రంగబాబు, వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, వైఎస్సార్ సీపీ గూడూరు మండల అధ్యక్షుడు పర్చం పెదబాబు, మాజీ సర్పంచి బొర్రా దుర్గారావు, రాజులపాటి జమదగ్ని, కె.నాగేంద్రరావు పాల్గొన్నారు.

కోసూరువారిపాలెం(మోపిదేవి): పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. కోసూరువారిపాలెం గ్రామ సచివాలయం వద్ద పల్లెకుపోదాం, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. సర్పంచ్ కోసూరు అనూష, మండల సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, పీఏసీఎస్ చైర్ పర్సన్లు గరికిపాటి గోవిందరాజులు, ఆది రాంబాబు, రావి రాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, లింగం జగదీష్‌కుమార్, ఎస్సీసెల్ మండల కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రావు, గ్రామ పార్టీ కన్వీనర్ గరికిపాటి రేణుకయ్య పాల్గొన్నారు.

కృత్తివెన్ను: మండల పరిధి గరిశపూడి సచివాలయంలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ఏర్పాటుచేసిన బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం. రత్నకుమారి, మండల పార్టీ కన్వీనర్ వై. వెంకట్రాజు, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, సర్పంచ్ ఎస్. నాగార్జున, ఆర్‌బీకే చైర్మన్ యాళ్ల పెదబాబు, మైనారిటీ మహిళా నాయకురాలు షేక్ బేగం, ఎంపీడీఓ పిచ్చిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆముదార్లంక (చల్లపల్లి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శీరం వెంకట సత్యనారాయణ (నాని) అన్నారు. శుక్రవారం రాత్రి చల్లపల్లి మండలం ఆముదార్లంకలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ నడకు



కోసూరువారిపాలెంలో బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, నాయకులు



చిట్టిపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన పేర్ని కిట్టు

దుటి ఆదిలక్ష్మి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో శీరం నాని పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, నాయకులు సజ్జా బలరాం, వెనిగళ్ల జగదీష్, మోతుకూరి కొండలు, గొరిపర్తి రమేష్ పాల్గొన్నారు.

కోనేరుసెంటర్: మండల పరిధి చిట్టిపాలెం గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కిట్టు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, చిట్టిపాలెం గ్రామ ఇన్‌చార్జి చండిక అజయ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎదురుమొండి(నాగాయలంక): ఎదురుమొండి గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి, పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వానికి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. అన్నివర్గాలకు మేలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీడీఓ సీహెచ్. శ్రీనివాస్, జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి, మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు, సర్పంచి కన్నా సుధాకీర్తన, ఎంపీటీసీ మోకా నాగప్రసాద్, తోట సాయిబాబు, ముమ్మారెడ్డి చంటి, కన్నా రామ్మోహనరావు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వచ్చి సమస్యల పరిష్కారం

- మంత్రి జోగి రమేష్
- మల్లంపూడి, చోరంపూడి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

బంటుమిల్లి: జగనన్నకు చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం, పల్లెకుపోదాం కార్యక్రమాల ద్వారా ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజల వద్దకు పంపి సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. మల్లంపూడి, చోరంపూడి గ్రామ పంచాయతీల పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను మంత్రి వివరించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమైన మంత్రికి పలు సమస్యలను గ్రామస్తులు వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, మిగిలిన వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి జోగి రమేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలివెల



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

చినబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు తిరుమాని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఓడిమి చిన్నారిబాబు, ఎంపీటీసీలు కొక్కిలిగడ్డ కనకదుర్గ, తిరుమలశెట్టి లక్ష్మీ, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సుజ్ఞానం మహేష్, తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, ఎంపీడీఓ జె. స్వర్ణభారతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి జోగి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఓటు హక్కుపై అవగాహన అవసరం

ఈఆర్వో రాజ్యలక్ష్మి

పెడన: ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని పెడన నియోజకవర్గ ఎన్నికల (ఈఆర్వో) అధికారి కె. రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఉదయం విజయానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పైడమ్మ దేవస్థానం వద్ద మానవహారం ఏర్పాటుచేశారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు వచ్చే వారు కూడా కొత్తగా ఓటరుగా చేరవచ్చునన్నారు. కొత్త ఓటరుగా చేరడానికి ఆధార్‌కార్డు, పదో తరగతి టీసీ లేదా మార్కుల జాబితాతో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఓటు హక్కు వినియోగించే ప్రాంతమైన సమీపంలోని పోలింగ్ స్టేషన్‌లో బూత్‌లెవల్ అధికారి లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటుందన్నారు. మార్పులకు, చేర్పులకు సంబంధించి పలు సూచ



మానవహారం నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

నలు చేశారు. ఓటర్లు తమ ఓటు ఉందీ, లేనిదీ సరిచూసుకోవాలన్నారు. తహసీల్దార్ పి. మధుసూదనరావు మాట్లాడుతూ ఓటరును చైతన్య పరిచేందుకు పెడన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి లో నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ, మానవహారం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 హరనాథ్, ఎన్నికల డీటీ కల్పన, టీపీఓ ఏసుబాబు, ఆర్ఐ వెంకటేశ్వరరావు, సుందరం, విజయానంద డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బండ్రెడ్డి గౌతంకు నివాళి

కోడూరు: దివంగత కమ్యూనిస్టు నేత కామ్రేడ్ బండ్రెడ్డి గౌతం సంస్మరణ కార్యక్రమం శుక్రవారం నారేపాలెం గ్రామంలో నిర్వహించారు. గౌతం స్మారక స్థూపం వద్ద విరసం, అరుణోదయ, అమరవీరుల బంధుమిత్రుల సంఘాల నేతలు నివాళులర్పించి, ఎర్ర జెండాను ఆవిష్కరించారు. గౌతం కుటుంబీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో నేతలు మాట్లాడారు. విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ భారత విప్లవం కొనసాగినంత కాలం ఏ అమరుడికి ముగింపు ఉండదన్నారు. అనేకమంది అమరులు నేడు భౌతికంగా లేకపోయినా వారి ఆలోచనలు స్ఫూర్తి దాయకమేనన్నారు. గౌతం జీవితం, పోరాటం, జ్ఞాపకాలపై ప్రత్యేకంగా ముద్రించిన సమాజ శిల్పి పుస్తకాన్ని సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్



సమాజశిల్పి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నేతలు

ఆఫ్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు నెలమర్ల ప్రసాద్, అమరవీరుల బంధుమిత్రుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మకుమారి, రైతు కూలీ సంఘం నాయకులు సింగోతు నాగేంద్రం, సీనియర్ న్యాయవాది పర్చూరి రాఘవేంద్రరరావు, అరుణోదయ రాష్ట్ర నాయకులు రాజు, సమాజ శిల్పి పుస్తక ప్రచురణ కర్తలు సింహాద్రి కృష్ణారావు, బండ్రెడ్డి ఫణి, కర్రా కృష్ణారావు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలు ఐక్యత సాధించాలి

చల్లపల్లి: ఎస్సీ, ఎస్టీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. ఐక్యతా విజయ పథం కార్యక్రమం చేపట్టిన విజయ్ కుమార్ శుక్రవారం రాత్రి చల్లపల్లి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలో విజయ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలకులు పేదరిక నిర్మూలనలో, సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధనలో విఫలమయ్యారని తెలిపారు. పేదరికం నుంచి విముక్తి కోసం ప్రతి ఒక్కరూ నిజమైన ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా పయనించాలని కోరారు.

ఓటర్ల దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో ఓటర్ల సంక్షిప్త సవరణ కార్యక్రమానికి సంబంధించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు ఎపిక్ కార్డుల జనరేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ పి. రాజాబాబు జిల్లాలోని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ వివరాలను తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఫారం–6 దరఖాస్తులు 12,777, ఫారం–7 దరఖాస్తులు 8,137, ఫారం–8 దరఖాస్తులు



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ రాజాబాబు. చిత్రంలో జేసీ అపరాజితసింగ్ తదితరులు

14,438 వచ్చాయన్నారు. ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించిన తరువాత వచ్చిన అభ్యంతరాలు, తొలగింపులు, సవరణలు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, డీఆర్వో పెద్ది రోజా, బందరు ఆర్డీఓ ఎం. వాణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మెండు సురేష్, డిప్యూటీ తహసీల్దార్ ఎంవీ శ్యామ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మండల పరిషత్ సమావేశంలో సభ్యుల వినతి

నాగాయలంక: మండలంలో ఈ ఏడాది వరి పంట సాగు చేయలేక పోయిన తీర గ్రామాల రైతులను ఆదుకోవాలని మండల పరిషత్ సభ్యులు పలువురు విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు భోగాది రాఘవరాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. భావదేవరపల్లి సర్పంచి మండలి ఉదయభాస్కర్ మాట్లాడుతూ మండలంలోని గుల్లలమోద, నాలి, భావదేవరపల్లి దిగువ ప్రాంతాల్లో 200 ఎకరాల్లో రైతులు వరి సాగు చేయలేకపోయారని మండల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వక్కపట్లవారిపాలెం–భావదేవరపల్లి మార్గంలో ఓఎన్‌జీసీ చమురు అన్వేషణ సైట్‌లకు వచ్చే భారీ వాహనాల కారణంగా ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైందని, సైట్ల పరిసరాలలో పంట పొలాలకు తీవ్ర నష్టం కలిగి రైతులు ఆందోళన చెందుతున్న దృష్ట్యా సంస్థ అధికారులను పిలిపించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఉదయ



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

భాస్కర్ ఎంపీపీ, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ రాఘవరాణి మాట్లాడుతూ సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలకు జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. మండల అభివృద్ధికి సభ్యులు సమన్వయంతో సహకరించాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచిబాబు, తహసీల్దార్ జె.విమలకుమారి, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, ఎంఈఓ–2 ఎ.రామారావు, సూపరింటెండెంట్ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టాల పంపిణీ

మోపిదేవి: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సీ క్లాస్ లంక భూములకు ఐదేళ్ల కాల పరిమితితో లీజు పద్ధతిలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని తహసీల్దార్ కె. నవీన్‌కుమార్ తెలిపారు. మోపిదేవిలో నాగాయితిప్ప రోడ్డు పక్కన రైస్ మిల్లు వద్ద శనివారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు చేతుల మీదగా లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తామన్నారు. మండలంలోని బొబ్బర్లంక పరిధిలో 134 మంది రైతులకు 55.56 ఎకరాలు, కె. కొత్తపాలెం పరిధిలో 788 మంది రైతులకు 195.68 ఎకరాలు, ఉత్తర చిరువోలులంక పరిధిలో 87 మంది రైతులకు 21.18 ఎకరాలకు మొత్తం 1,009 మంది రైతులకు 272.42 ఎకరాలకు పట్టాలను ఎమ్మెల్యే అందజేస్తారని వివరించారు.

సంతాప తీర్మానంతో కౌన్సిల్ వాయిదా

మచిలీపట్నంటౌన్: నగర పాలక సంస్థ సాధారణ సమావేశం సంతాప తీర్మానంతో శుక్రవారం వాయిదా పడింది. 1995–2000 మధ్య పాత 36వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన ఈగ వెంకటదుర్గ నాగ కేశవయ్య జూలై 22వ తేదీన మృతిచెందారు. కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షతన వహించిన మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రెండు నిమిషాలు మౌనం పాటించి కేశవయ్యకు నివాళులర్పించారు. కౌన్సిలర్ అయినా ఎలాంటి గర్వం లేకుండా నాగ కేశవయ్య అందరితో కలివిడిగా ఉండి అమృతపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కౌన్సిల్ సభ్యులు అన్నారు. సమావేశంలో డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, టీడీపీ, జనసేన కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కొత్త కౌన్సిల్ హాల్‌లో సమావేశం

నగర పాలక సంస్థ పాలకవర్గ సమావేశం శుక్రవారం నూతన కౌన్సిల్ హాల్‌లో జరిగింది. క్యాటిల్ డిపో వద్ద ఉన్న ఈ–సేవా కేంద్రాన్ని నూతన కౌన్సిల్‌హాల్‌గా అభివృద్ధి చేశారు. ఈ హాల్‌లో సెప్టెంబరు 4న మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మొదటి సాధారణ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.

సారా విక్రేతల అరెస్ట్

కోనేరుసెంటర్: మచిలీపట్నం సెబ్ పరిధిలోని పలు మండలాల్లో సెబ్ సిబ్బంది శుక్రవారం దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మచిలీపట్నం మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మున్నం సుబ్బారెడ్డిని అదుపులోకి తీసుకుని ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. కొమ్మా స్వామి రెడ్డి ని అదుపులోకి తీసుకుని అతని నుంచి రెండు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. పెడన మండలం మడక గ్రామానికి చెందిన రమేష్‌బాబు అనే మరో వ్యక్తి సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 300 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశామని సెబ్ సీఐ అశోక్ తెలిపారు. నిందితులు ముగ్గురిని కోర్టుకు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు. దాడుల్లో సెబ్ ఎస్ఐలు టి. చిట్టిబాబు, లక్ష్మీకాంతమ్మ, స్పెషల్ టీం తరపున బంగారు రాజు, ఎంఆర్‌కే వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

కస్టోడియన్ అధికారులు బాధ్యతగా పని చేయాలి

చల్లపల్లి: ధాన్యం కొనుగోలుకు నియమితులైన కస్టోడియన్ అధికారులు బాధ్యతగా పనిచేయాలని తహసీల్దార్ కె.గోపాలకృష్ణ ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కస్టోడియన్ అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు ఎంపిక చేసిన రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ల పేర్లు, ఫోన్ నంబర్లతో బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యం వాహనాల వివరాలు, గోనె సంచుల వివరాల నమోదుకు వేర్వేరు రిజిస్టర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎం. భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుస్తుంబాద, రాజాగారి సెంటర్, చెమ్మనగిరిపేట ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.